www.siddipetpower.com


# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 72 | హైదరాబాద్ | శనివారం | 31-05-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి ఆత్మహత్య



**యాచారం మే 30(సిద్దిపేట పవర్):** ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆవేదనతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, చిం తపట్లలో శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెం దిన దొడ్డి అశోక్ (45) ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో తీవ్ర మనస్థాపంతో తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతోనే ఆత్మహత్య చేసుకొంటున్నట్లు తన చేతపై రాసి చనిపోయాడు. విషయం తెలుసుకొన్న గ్రామస్థులు, మృతుని బంధువులు పంచాయతీ కార్యాలయం ఎదుట మృతదేహాన్ని ఉంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మృతునికి భార్య, ముగ్గురు పెండ్లికాని కు మార్తెలు ఉన్నారు. ఎసిపి రాజు, సిఐ నందీశ్వర్‌రెడ్డి, ఎస్ఐ మధు సంఘటనా స్థలానికి చేరుకొని మృతునికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చా రు. దీంతో వారు ఆందోళన విరమించారు. కాగా, అశోక్ మరణం ఆత్మహ త్య కాదని బిఆర్ఎస్ యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆరోపించా రు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్‌తో కలిసి ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## కిడ్నీ రాకెట్ మాఫియాలో విస్తుపోయే అంశాలు..

**భారత్‌లో కిడ్నీ దందా నడిపిన శ్రీలంక వాసి..!**

- కిడ్నీ రాకెట్ మాఫియాలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం
- కొనసాగుతున్న దర్యాప్తులో విస్తుపోయే అంశాలు
- సరూర్‌నగర్‌లో అలకనందం హాస్పిటల్ కేంద్రంగా కిడ్నీ రాకెట్
- సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ
- ఇప్పటి వరకు 13మంది అరెస్ట్ మరో ఏడుగురి కోసం గాలింపు
- కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందా
- శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందా



2

# ఈటలతో హరీశ్ సీక్రెట్ మీటింగ్! కేసీఆర్‌లో టెన్షన్!

- ఈటలను షామీర్‌పేటలో కలిసిన హరీశ్‌రావు
- ఈక్వేషన్ మారిపోతుందా?
- రాజేందర్ రఫ్ఫాడిస్తారా?
- ఈటల చేతిలో కాళేశ్వరం గుట్టు?
- ఒక ఫామ్ హౌస్‌లో సీక్రెట్‌గా కలిశారు
- ఈటలకు టఫ్ టాస్క్...



2

## కవిత ఎపిసోడ్‌పై స్పందించొద్దు..

- కవిత ఎందుకు జైలుకు పోయింది?
- బీఆర్ఎస్ వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి?
- అది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య
- వాళ్ల డ్రామాలో మేం భాగస్వామ్యం కాము
- ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు



2

## మచ్చిక మంత్రాంగం!

- ఒకేసారి అధిష్ఠానంతో, రాష్ట్రనేతలతో వైరం వద్దనుకున్న సీఎం
- మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి యత్నం
- అకస్మాత్తుగా డిన్నర్ మీట్ మర్మమేమిటంటున్న పార్టీ నేతలు
- ఏడాదిన్నర పాలనలో తొలిసారి మంత్రులకు ఆతిథ్యం
- కలిసి పనిచేసుకుందామంటూ సహచరులకు సంకేతాలు



2

## దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం..

- సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు
- దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం
- మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారు
- కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాక్ పాట పాడుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుంది
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం



2

## "జాబితా ఫైనల్ అయ్యింది"..

- వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా
- ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక
- ఇందిరమ్మ ఇళ్ల పై మంత్రి కీలక ప్రకటన..



2



## కవిత చెల్లని రూపాయి

- మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి..
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం?
- కుండబద్దలు కొట్టిన రఘునందన్!

3

## ఎట్ల చేద్దాం అల్లుడా? నువ్వే చెప్పు మామా..! ఫాంహౌజ్‌లో కలవరం!

- ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ముగిసిన కేసీఆర్, హరీశ్‌రావు భేటీ
- సుమారు మూడున్నర గంటలపాటు సాగిన సమావేశం
- కాళేశ్వరం కమిషన్ ఏర్పాటుపై కేసీఆర్ సమీక్ష



2



# కవిత ఎపిసోడ్‌పై స్పందించొద్దు..

- కవిత ఎందుకు జైలుకు పోయింది?
- బీఆర్ఎస్ వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి?
- అది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య
- వాళ్ళ డ్రామాలో మేం భాగస్వామ్యం కాము
- ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):

కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు. . తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు.

అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణ, ఆ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొట్లాటపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం..” అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఈటలతో హరీశ్ సీక్రెట్ మీటింగ్!..
# కేసీఆర్‌లో టెన్షన్!

- ఈటలను షామిర్‌పేటలో కలిసిన హరీశ్‌రావు
- ఒక ఫామ్ హౌస్‌లో సీక్రెట్‌గా కలిశారు
- ఈక్వేషన్ మారిపోతుందా?
- ఈటల చేతిలో కాళేశ్వరం గుట్టు?
- రాజేందర్ రఫ్ఫాడిస్తారా?
- ఈటలకు టఫ్ టాస్క్..

హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను రహస్యంగా కలిశారు. హైదరాబాద్ శివారు ఓ ఫాంహౌజ్‌లో వారిద్దరూ మీట్ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సంచలన ఆరోపణలు చేశారు.

**ఈక్వేషన్ మారిపోతుందా?**

ఇదేమీ మాములు కామెంట్ కాదు. స్టేట్ పాలిటిక్స్‌ను షేక్ చేసే లీక్. చేసింది అధికార పార్టీ అధ్యక్షుడు కాబట్టి.. ఆయన మాటలను లైట్ తీసుకోలేం. ఏదో వేక్‌గా అనేశారని భావించలేం. పక్కా సోర్స్ ఉండే ఉంటుంది. ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చే ఉంటుంది. అందుకే, అంత ధీమాగా, పబ్లిక్‌గా ఆ కామెంట్ చేసుంటారు మహేశ్‌కుమార్ గౌడ్. అదే నిజమైతే తెలంగాణలో పొలిటికల్ ఈక్వేషన్స్ అమాంతం మారిపోతాయి.

**ఈటల చేతిలో కాళేశ్వరం గుట్టు?**

జూన్‌లో వరుసగా కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంది కేసీఆర్, హరీశ్, ఈటల రాజేందర్‌లు. ప్రస్తుతానికైతే కేసీఆర్, హరీశ్‌రావులు ఒకేమాట మీదున్నారు. ఫాంహౌజ్‌లో వరుసబెట్టి చర్చలు జరుపుతున్నారు. మరి, ఆనాటి ఆర్థిక మంత్రి ఈటల కమిషన్ ముందు ఏం చెబుతారనేది కూడా అత్యంత కీలకం. ఈటలకు ఆనాటి ప్రాజెక్టు లెక్కలన్నీ బానే తెలిసిఉంటాయి. నిధులు మంజూరు చేసింది ఆయనే కాబట్టి.. ఇంటర్నల్‌గా అసలేం జరిగిందో గుర్తు ఉండే ఉంటుంది. రాజేందర్ ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్నారు. కేసీఆర్‌తో బద్ధ శత్రుత్వం కూడా ఉంది. ప్రస్తుత పరిణామం ఈటలకు గోల్డెన్ ఛాన్స్ అంటున్నారు. దెబ్బ కొడితే.. కేసీఆర్ నేరుగా జైలుకే అని చెబుతున్నారు. అందుకే, కాలేశ్వరం కమిషన్ ముందు ఈటల రాజేందర్ ఇచ్చే స్టేట్‌మెంట్ మోస్ట్ ఇంపార్టెంట్. అదే కేసీఆర్‌ను కలవర పెడుతోందట.

**రాజేందర్ రఫ్ఫాడిస్తారా?**

ఈటలను కారు పార్టీ నుంచి అవమానకరంగా గెంటేశారు గులాబీ బాస్. కేసులు కూడా పెట్టారు. రాజేందర్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు. అనుకోకుండా వచ్చిన ఈ ఛాన్స్‌ను వాడేసుకుని.. తనను ఇరికిస్తే..? ఈ ప్రమాదాన్ని ముందే ఊహించిన కేసీఆర్.. అల్లుడు హరీశ్‌రావును మధ్యవర్తిగా పంపించారని టీపీసీసీ చీఫ్ చెబుతున్నారు. కేసీఆర్ సూచనతోనే హరీశ్.. ఈటలను కలిశారని అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు తాము ఏం చెప్పదలుచుకున్నామో రాజేందర్‌కు బ్రీఫింగ్ ఇచ్చినట్టున్నారు. ఏదైనా ఉంటే తర్వాత చూసుకుందాం.. ముందైతే ఈ గండం నుంచి గట్టెక్కించండంటూ ఈటల దగ్గరకు హరీశ్‌ను రాయబారిగా కేసీఆర్ పంపించారని ప్రచారం జరుగుతోంది. మరి, గులాబీ బాస్ బుజ్జగింపులకు ఈటల లొంగుతారా? పాత పగలు మరిచి కాంప్రమైజ్ అవుతారా? కేసీఆర్‌ను గట్టెక్కిస్తారా? కాళేశ్వరం గుట్టంతా బయటపెడతారా?

**ఈటలకు టఫ్ టాస్క్..**

ఒకవేళ ఈటల రాజేందర్ కేసీఆర్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇస్తే అది ఆయనకు, ఆయన పార్టీకి మరింత ఇబ్బందికర పరిస్థితే అవుతుంది. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తారంటు కవిత సైతం కన్ఫామ్ చేసేశారు. ఇప్పుడు ఈటల పాజిటివ్‌గా ఉంటే.. ఆ ఆరోపణలన్నీ మరింత బలంగా మారుతాయి. పార్టీతో పాటు వ్యక్తిగతంగా ఈటల రాజేందర్ ఇమేజ్ కూడా డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే, నెక్స్ ఏం జరగబోతోందనే దానిపై పొలిటికల్ ఇంట్రెస్ట్ పెరిగింది. హరీశ్ లాబీయింగ్‌కు ఈటల తలొగ్గుతారా? ఉన్నది ఉన్నట్టు చెప్పి.. తలెత్తుతారా?

# “జాబితా ఫైనల్ అయ్యింది”..

- వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా
- ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక
- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి కీలక ప్రకటన..



హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):

ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. చెంచులకు 9200 ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఐటిడిఎ ప్రాంతంలో ఉండే నియోజక వర్గాలకు అదనంగా ఇస్తున్నామని వెల్లడించారు. 2 లక్షల 10 వేల ఇండ్లు అర్హుల జాబితా ఫైనల్ అయ్యిందని ప్రకటించారు. 24 వేల ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయ్యిందని.. నిర్మాణానికి రూ. 130కోట్లు చెల్లించామని తెలిపారు. పారదర్శకంగా అర్హుల ఎంపిక చేస్తున్నామని.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా సమాన స్థాయిలో ఇండ్లు కేటాయింపులు జరుగుతున్నాయన్నారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇచ్చే జాబితాలో కూడా 40 శాతం.. అధికారులతో విచారించి ఇండ్లు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కేటీఆర్ లాంటి వాళ్ళు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్ట్ ఇవ్వలేదన్నారు.. వాళ్ళనే ఎంపిక చేసుకోండి అని అన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నేపథ్యంలో ధరల నియంత్రణకు ఒకటి రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేస్తామని, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పని చేస్తుందన్నారు. స్టీల్ రేటు ఏడాది క్రితం నుంచి ఎలా ఉందో అంచనా వేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్.. వరంగల్.. ఖమ్మం.. మహబూబ్ నగర్.. నల్గొండ జిల్లా కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ప్రభుత్వ స్థలంలో కబ్జాలో ఉన్న వాళ్లకు పట్టాలు ఇచ్చి ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

## ఎట్ల చేద్దాం అల్లుడా? నువ్వే చెప్పు మామా..!
# ఫాంహౌజ్‌లో కలవరం!

హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):



మామ, అల్లుడు తెగ మంతనాలు చేస్తున్నారు. ఎప్పుడూ లేనిది పదే పదే ఫాంహౌజ్‌కు వెళ్తున్నారు హరీశ్‌రావు. ఇప్పటికే మూడుసార్లు కలిశారు. శుక్రవారం సుమారు మూడున్నర గంటల పాటు ఇద్దరూ చర్చలు జరిపారు. కవిత లొల్లిపై మాట్లాడారా? కాళేశ్వరం కమిషన్ నోటీసులపై చర్చించారా? కేటీఆర్ అమెరికాలో ఉన్న టైమ్‌లో కేసీఆర్, హరీశ్‌ల భేటీ కీలకంగా మారింది. కవితకు షోకాజ్ నోటీసులు ఇస్తారా? పార్టీ నుంచి పంపించేస్తారా? పిలిచి బుజ్జగిస్తారా? అనే దానిపై క్లారిటీ లేదు.

కలవరం పెరిగిందా?

తెలంగాణ చాణక్యుడు కేసీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావులు ఇద్దరూ కలిసి.. కాళేశ్వరం కేసు నుంచి ఎలా బయటపడాలా? అని వ్యూహాలు రచిస్తున్నారని అంటున్నారు. ఎందుకంటే ఆ కేసు ఉచ్చు గట్టిగానే బిగుసుకుంది మరి. జూన్ 5న కేసీఆర్ విచారణకు రావాల్సి ఉంది. జూన్ 9న హరీశ్‌రావు వంతు. అందుకే ఆ ఇద్దరిలో కంగారు పెరిగిందని అంటున్నారు.

**ఎల్ అండ్ టీ లేఖనే ఆయుధమా?**

కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై హరీశ్‌తో కేసీఆర్ సమీక్షించినట్టు తెలుస్తోంది. విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై ఆ ఇద్దరూ చర్చించారట. కాళేశ్వరంపై NDSA ఇచ్చిన రిపోర్టును ప్రాజెక్టును నిర్మించిన L&T సంస్థ తప్పుబడుతూ ఇటీవలే లేఖ రిలీజ్ చేసింది. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ వాదననే తాము కూడా కమిషన్ ముందు ప్రస్తావించాలని నిర్ణయించినట్టు సమాచారం. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు.. వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్‌ను కేసీఆర్ కోరనున్నట్టు తెలుస్తోంది.

**కమిషన్ ఖతర్నాక్ ఎంక్వైరీ**

కాళేశ్వరం కమిషన్ ఇప్పటికే విచారణను దాదాపు పూర్తి చేసింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ సుమారు 400 పేజీలతో కూడిన నివేదిక రెడీ అయింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల విచారణ తర్వాత ఎంక్వైరీ ముగించబోతోంది. మే చివరి వారంతో కమిషన్ గడువు ముగియాల్సి ఉండగా.. మరో రెండు నెలలు పొడగించింది ప్రభుత్వం. ఆధారాలన్నీ రెడీగా ఉన్నాయి. 100 మందికి పైగా అధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లు ముందుగానే సేకరించారు. నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులు, హైడ్రాలజీ నిపుణులు, CAG అధికారులను విచారించారు. విజిలెన్స్, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికలను పరిశీలించారు. కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ ద్వారా సాక్ష్యాలను లోతుగా పరిశీలించింది. ఇంజనీర్లు, IAS అధికారులు, మాజీ ENCలు, చీఫ్ ఇంజనీర్లను ప్రశ్నించారు. బ్యారేజీల స్థల ఎంపిక, డిజైన్ మార్పులు, నిర్మాణ హడావుడి వంటి అంశాలపై కంప్లీట్ మేటర్ సేకరించింది కమిషన్.

**కేసీఆర్ గెట్ రెడీ..**

ఇంత పకడ్బందీగా వ్యవహారం నడిపిన కమిషన్.. ఇప్పుడు కేసీఆర్ కు సంధించబోయే ప్రశ్నల విషయంలో ఇంకెంత అలర్ట్ గా ఉంటుందో చెప్పనవసరం లేదు. కమిషన్ కేసీఆర్ ముందుంచే డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఏంటి? వాటికి మాజీ సీఎం జవాబులు ఎలా ఉండబోతున్నాయ్ అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. క్వశ్చన్ టు ఆన్సర్ రెడీ చేసుకుంటున్నారు కేసీఆర్. అందుకే ఎర్రవెల్లి ఫాంహౌజ్ లో మాజీ మంత్రి హరీష్ రావుతో విడతల వారీగా భేటీ అవుతున్నారు. ఏం చెప్పాలి.. ఎలా కౌంటర్ ఇవ్వాలి. ఎలా డిఫెండ్ చేసుకోవాలి.. ఎలా జస్టిఫికేషన్ ఇచ్చుకోవాలి.. ప్రాజెక్టు ఎలా ఉపయోగపడిందో చెప్పాలి.. ఇలాంటివన్నీ హైలెట్ చేసేందుకు రెడీ అవుతున్నారు కేసీఆర్.

# మచ్చిక మంత్రాంగం!

- ఒకేసారి అధిష్ఠానంతో, రాష్ట్రనేతలతో వైరం వద్దనుకున్న సీఎం
- మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి యత్నం
- అకస్మాత్తుగా డిన్నర్ మీట్ మర్మమేమిటంటున్న పార్టీ నేతలు
- ఏడాదిన్నర పాలనలో తొలిసారి మంత్రులకు ఆతిథ్యం
- కలిసి పనిచేసుకుందామంటూ సహచరులకు సంకేతాలు



హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):

అధిష్ఠానంతో సంబంధాలు పూర్తిగా క్షీణించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నేతలను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారా?, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ దూకుడుగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మంత్రులతో సఖ్యత పెంచుకునేందుకు తండ్లాడుతున్నారా?, ఒకేసారి అటు అధిష్ఠానంతో, ఇటు రాష్ట్ర నేతలతో వైరం వద్దనుకొని ‘మచ్చిక’ మంత్రం జపిస్తున్నారా?.. ఈ ప్రశ్నలన్నింటికీ కాంగ్రెస్ వర్గాల నుంచి అవుననే సమాధానమే వస్తున్నది. బుధవారం జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనంగా పేర్కొంటున్నాయి. మంత్రివర్గ విస్తరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మూడు రోజులున్నా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదని కాంగ్రెస్ వర్గాలే చెప్తున్నాయి.

మరోవైపు మంత్రులు సీఎంతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని సచివాలయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. దీంతో రేవంత్‌రెడ్డికి తన పరిస్థితి అర్థమైందని, ఒకేసారి అటు అధిష్ఠానంతో, ఇటు రాష్ట్ర నేతలతో వైరం మంచిది కాదనే అభిప్రాయానికి వచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలోనే రాష్ట్ర నేతలను మచ్చిక చేసుకునేందుకు బుధవారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంత్రులకు, ముఖ్యనేతలకు సీఎం విందు ఇచ్చారని చెప్తుకుంటున్నారు.

**హఠాత్తుగా పిలుపులు..**

విందు విషయం మంత్రులకు బుధవారం ఉదయమే చెప్పినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎవరు ఎక్కడున్నా రాత్రి వరకు హైదరాబాద్‌కు చేరుకోవాలని స్పష్టం చేసినట్టు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం పర్యటనలో ఉండగా, ఆయన రోడ్డు మార్గంలో వస్తే ఆలస్యమవుతుందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను పంపారు. ఈ విషయాన్ని భట్టి స్వయంగా వెల్లడించారు. సీఎం ఆహ్వానంతో మంత్రులంతా విందుకు హాజరయ్యారు. దాదాపు రాత్రి 7 గంటల ప్రారంభమైన విందు తెల్లవారుజామున 1:30 గంటల వరకు జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అతిథులంతా వెళ్లిపోయేసరికి 2 గంటలు దాటిందని సమాచారం.

**దూరమైతున్న ‘ఢిల్లీ’..**
**మంత్రులతో ఎందుకు లొల్లి?**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నది. రేవంత్ రెడ్డి ఇప్పటివరకు తన మంత్రివర్గ సహచరులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేయలేదు. కనీసం అలాంటి ప్రయత్నాలు కూడా చేయలేదు. పైగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి కారణంగా మంత్రులతో దూరం పెరిగిందన్న ప్రచారం ఉన్నది. ముఖ్యంగా సీనియర్ మంత్రులు సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధిష్ఠానం పెద్దలు తనను దూరం పెడుతున్నారని సీఎంకు అర్థమైందని, ఈ సమయంలో మంత్రులతో వైరం పెరిగితే అసలుకే మోసం వస్తుందని గ్రహించి, వారితో సర్దుకు పోవాలనే ఆలోచనకు వచ్చినట్టు చెప్తుకుంటున్నారు.

మంత్రులను బుజ్జగించేందుకు ‘డిన్నర్ మీట్’ను వేదికగా చేసుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. విందులో ఆయన మంత్రులందరితో కలుపుగోలుగా మెదిలారని, తన మనసులోని పలు అంశాలను పంచుకున్నారని ఇచ్చారని చెప్తున్నారు. ఇతర నేతలు వెళ్లిపోయిన తర్వాత ఒక్కో మంత్రితో సీఎం ప్రత్యేకంగా చర్చించారని, సీనియర్ మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయినట్టు తెలిసింది. ఈ సందర్భంగా పలువురు మంత్రులు తమ అభిప్రాయాలను సీఎం ముందు కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారని, సీనియర్లను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, అధికారులను బదిలీ చేయడంపై ప్రశ్నించారని చర్చ జరుగుతున్నది. దీంతో గతాన్ని మరిచిపోయి, ఇకపై అందరం కలిసి పని చేసుకుందామని సీఎం సంకేతాలు ఇచ్చినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి.




# కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్ ): కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టు సభ్యులు జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడారు. లొంగిపోయిన వారిలో ఏసీఎం క్యాడర్‌కు చెందిన ఇద్దరు, పార్టీ సభ్యులు నలుగురు, మిలీషియా సభ్యులు 11 మంది ఉన్నట్లు వివరించారు. ఏజెన్సీ ప్రాంత వాసుల్లో మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం సన్నగిల్లిందన్నారు. తెలంగాణలో మావోయిస్టులకు ఆశ్రయం ఉండే పరిస్థితులు లేవని చెప్పారు.

విశ్వసనీయ సమాచారంతో ఇటీవల జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేసి 12 ఆయుధాలను జప్తు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 282 మంది మావోయిస్టు దళ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందినట్లు ఎస్పీ వివరించారు.



# కిడ్నీ రాకెట్ మాఫియాలో విస్తుపోయే అంశాలు..

- భారత్‌లో కిడ్నీ దందా నడిపిన శ్రీలంక వాసి..!
- కిడ్నీ రాకెట్ మాఫియాలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం
- కొనసాగుతున్న దర్యాప్తులో విస్తుపోయే అంశాలు
- సరూర్‌నగర్‌లో అలకనదం హాస్పిటల్ కేంద్రంగా కిడ్నీ రాకెట్
- సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ
- ఇప్పటి వరకు 13మంది అరెస్ట్ ...మరో ఏడుగురి కోసం గాలింపు

కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందా

- శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందా

హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):

కిడ్నీ రాకెట్ మాఫియాలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. దర్యాప్తులో విస్తుపోయే అంశాలు బయటకు వచ్చాయి. సరూర్‌నగర్‌లో అలకనదం హాస్పిటల్ కేంద్రంగా కిడ్నీ రాకెట్ కొనసాగింది. సరూర్‌నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 13మంది అరెస్ట్ కాగా... మరో ఏడుగురి కోసం గాలింపు చేపడుతున్నారు. కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందా నడిపినట్లు తెలిసింది. శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందా నిర్వహిస్తున్నాడు.

తమిళనాడులో కొందరు ఏజెంట్లను నియమించుకుని ఆర్థిక ఇబ్బందులున్న వాళ్లే టార్గెట్ చేశాడు. ఒక్కో కిడ్నీ మార్పిడికి గ్రహీతల నుంచి రూ 5060 లక్షలు వసూలు చేశారు. దాతలకు రూ.5 లక్షలు, ఆపరేషన్ చేసిన వైద్యులకు రూపాయలు 10 లక్షలు ఇచ్చారు. శ్రీలంక, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరులో దందా సాగించారు. తమిళనాడు , కర్ణాటక , ఆంధ్రప్రదేశ్ , కేరళ , తెలంగాణలో లింకులపై సీఐడీ ఆరా తీస్తోంది. మోస్ట్ వాంటెడ్ పవన్ పై ఇప్పటికే లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

## దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు
# దేశద్రోహ చర్యతో సమానం..

- సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు
- దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం
- మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారు
- కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాక్ పాట పాడుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుంది
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాథేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
31.05.2025
శనివారం | హైదరాబాద్



# దుబ్బాక ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి సందర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 30** దుబ్బాక ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి సంబంధించిన డెంటల్ సంబంధించిన నూతన పరికరాన్ని గురించి ఈరోజు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో చర్చించి త్వరలో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా దంత వైద్యం సంబంధించి న రోగులు అందుబాటులోకి రావడం పట్ల డాక్టర్ హేమరాసింగ్ నీ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి రాబోయే రోజుల్లో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి మంచి పేరు తెచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. డాక్టర్ హెమ్రా సింగ్ మాట్లాడుతూ ప్రజలు చల్లగా ఉంటే దుబ్బాకను నెంబర్ వన్ స్థాయిలో ఇంకా గొప్ప గొప్ప వైద్యాలు చేస్తానని ఆయన కొని ఆడారు. ప్రజలు అండదండ ఆసుపత్రి సహకరించి సిబ్బందితో కలిసి మేము పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు



# కవిత చెల్లని రూపాయి

- మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి..
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం?
- కుండబద్దలు కొట్టిన రఘునందన్!

**హైదరాబాద్ మే 30(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్, కవిత వ్యవహారం శైలిపై ఆయన దుమ్మెత్తిపోశారు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ కోలుకునే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం ప్రజలకు బీజేపీ దగ్గరవుతోందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పార్టీ ఆఫీసులోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

జనం గుండె చప్పుడు బీజేపీ అని, అయినా మా పార్టీపై బురద జల్లాలని చూస్తున్నారని అన్నారు. పెయిడ్ ఆర్టికల్స్‌తో మాపై బురద జల్లుతున్నారని చెప్పుకొచ్చారు. వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని కవిత కూడా చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెయిడ్ బ్యాచ్‌పై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉండి ఐపీలు చిక్కకుండా పిచ్చి రాతలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో టీఆర్ఎస్ లేదని ఒక్కమాటలో తేల్చేశారాయన. కేసీఆర్, బీఆర్ఎస్, కవిత చెల్లని రూపాయిగా ఆయన వర్ణించారు. ఆ పార్టీని ప్రజలు మ్మే పరిస్థితిలో లేరన్నారు. 30 యూట్యూబ్ ఛానెళ్లకు జీతం బాగా గొప్పగా బ్రాండింగ్ చేసుకునే పనిలో కేటీఆర్ పడ్డారన్నారు. తప్పుడు కథనాలు రాసేవారిని శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపిస్తామని వారికి తెలుసన్నారు.

గడిచిన పదేళ్లలో అమరవీరులకు ఏమీ జరగలేదన్నారు బీజేపీ ఎంపీ. వాళ్ల కుటుంబాలను పట్టించుకోలేదన్నారు. మీ ఆస్తులను మాత్రమే పెంచుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు జనం వీఆర్ఎస్ ఇచ్చారని తనదైన శైలిలో చెప్పుకొచ్చారు.

2019 ఎంపీ ఎన్నికల్లో కవిత ఓడిపోయారని అన్నారు. అక్కడ కవితకు ఏమీ లేదన్నారు. నిత్యం మీడియాలో ఉండేందుకు బీఆర్ఎస్ నేతలు తహతహలాడుతున్నారని, ముఖ్యంగా కేటీఆర్, కవిత ఉండాలని ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. అమరుల కుటుంబాన్ని పరామర్శించారా? అంటూ కవితను సూటిగా ప్రశ్నించారు.

తప్పించుకోవడానికే ఊరికే చిట్ చాట్ అంటున్నారా? మీ పంచాయితీని మీరు మీరు తేల్చుకోవాలని కానీ అనవసరంగా బీజేపీని వివాదాల్లోకి లాగొద్దన్నారు. 2004లో కాంగ్రెస్‌తో ఆ పార్టీ పొత్తు పెట్టుకుని కేంద్రం, రాష్ట్రంలో రెండుచోట్లా మంత్రులుగా ఉన్నది వారేనని అన్నారు. 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు.

2014లో కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేస్తామని



ఏం చేశారని ప్రశ్నించారు. ఫ్యామిలీ మొత్తం సోనియాగాంధీతో ఫోటోలు దిగలేదా? ప్రస్తుతం బీజేపీ ఒంటరిగా ఎదుగుతోందన్నారు. మీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎవరికీ ఉండదన్నారు. 2019లో బీజేపీ నాలుగు ఎంపీలు గెలుచుకుందని, 2024 ఎన్నికల్లో 8 సీట్లను గెలుచుకుందన్నారు.

ఇలాంటి వ్యవహారాలు చిట్ చాట్‌లో కవిత చెప్పడం ఎందుకు? డైరెక్ట్‌గా మీడియా సమావేశం పెట్టి వెల్లడిస్తే సరిపోతుందన్నారు. తప్పించుకునేందుకు ఇదొక మార్గమా? బీఆర్ఎస్ విలీనం గురించి బీజేపీ ఎన్నడూ చర్చలు జరపలేదన్నారు. సీట్లు, ఆస్తుల పంచాయితీ ఉంటే మీరు మీరు తేల్చుకోవాలన్నారు. మీ విషయాల్లోకి మా పార్టీని లాగవద్దని అన్నారు.

బీసీ వ్యక్తి అయిన ఈటెల పార్టీ నుంచి తొలగించలేదా? హరీష్‌రావు బీజేపీ కోవర్టు అన్నది కవిత అభిప్రాయం అయితే, ఆయన్ని పార్టీ నుంచి ఎందుకు తొలగించలేదని అన్నారు. మీ విలీనాలన్నీ అందరికీ తెలుసని, రాబోయే రోజుల్లో బీజేపీతో విలీనం ఉండదని తెగేసి చెప్పేశారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

**టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జత**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం చేపట్టిన విద్యార్థులు నమోదు ప్రచార జాత జగదేవపూర్ మండలానికి చేరింది ఈ సందర్భంగా జగదేవపూర్ మండల మునిగడప గ్రామంలో షేక్ వలి అహ్మద్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అనవసరపు ఖర్చులు పెట్టుకొని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి ఇబ్బందుల పాలు కావద్దని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలే దోహదపడతాయని తల్లిదండ్రులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘీభావం తెల్పిన ప్రజా సంఘాల నాయకులు మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజం కోసమే ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిని బలోపేతం చేస్తేనే సమాజంలో వెలుగులు ప్రసరిస్తాయని ప్రభుత్వ పాఠశాలలు పిల్లల సంఖ్య తగ్గి మూసివేతకు గురైతే ఆ గ్రామం మళ్ళీ రాతియుగ కాలంలోకి వెళ్ళిపోతుందని కాబట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత తల్లిదండ్రులు మరియు సమాజం తప్పకుండా తీసుకోవాలని తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఈ జాతాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామచంద్రం సీనియర్ నాయకులు చేర్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ లో ఒకరు మృతి

**కొమురవెల్లి, మే 30 (సిద్దిపేట పవర్)** ఈరోజు తేదీ 30/05/2025 న మధ్యాహ్నం 12:00 గంటలకు కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామ శివారులో పాలమాకుల మండలం నంగునూరు కు చెందిన రంగు రాహుల్ తండ్రి మల్లేశం వయస్సు 25 సంవత్సరాలు కులం గౌడ్, గడ్డం అజయ్ తండ్రి రాజయ్య వయసు 23 సంవత్సరాలు కులం గౌడ్ గార్లు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని తిరిగి వారి గ్రామానికి వెళుచుండగా కిష్టంపేట గ్రామ శివారులో వారికి ఎదురుగా వస్తున్న అశోక్ లేలాండ్ నంబర్ TS 36 TA 0461 గల దానికి వారు అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొట్టుకొనగా వారికి తీవ్ర రక్త గాయాలు కాగా 108 అంబులెన్స్ ద్వారా చేర్యాలకు అక్కడి నుండి ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ రంగు రాహుల్ తండ్రి మల్లేశం అను అతను మృతి చెందాడు.



# చేర్యాల పట్టణ సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం



**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**చేర్యాల, మే 30 (సిద్దిపేట పవర్)** చేర్యాల పట్టణ సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల పట్టణ 11వ మహాసభ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈ సభకు సిపిఐ సీనియర్ నాయకులు అవుశర్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందె అశోక్ హాజరై మాట్లాడుతూ.. చేర్యాల పట్టణ పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పట్టణంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

**చేర్యాల పట్టణ కమిటీ ఎన్నిక**

పట్టణ కార్యదర్శిగా పొన్నబోయిన మమత సహాయ కార్యదర్శిగా సుంకోజు రజిత, కార్యవర్గ సభ్యులుగా కర్రె రవి, గోనె హరిప్రసాద్, ముద్దాల రాజు, గజ్జల సురేందర్, సీహెచ్ అశోక్, గోమారపు నర్సయ్య, తీగుల్ల కనకయ్య, వెలుగల యాదగిరి, పోలబోయిన యాదగిరి, జోగిని రాజు, గడ్డి పరమేష్, నాగరాజు, రవి, మురళి, సిద్ధులు, రాకేష్, కిరణ్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య డివిజన్ నాయకులు జంగలి యాదగిరి, అవుశర్ల కృష్ణ, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ హైపర్ టెన్షన్ డే

**డాక్టర్ సత్య ప్రకాష్**
**స్థానిక ఎస్సై చంద్రమోహన్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరల్డ్ హైపర్ టెన్షన్ డే మే 17 నుండి జూన్ 16 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కార్యక్రమల లో భాగంగా శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ సత్యపకాష్ అధ్వర్యంలో ప్రభుత్వ అసుపత్రి నుండి పోలిస్ స్టేషన్ వరకు నడక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిధిగా స్థానిక యస్ ఐ చంద్రమోహన్ ఎంపీడీఓ రామిరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా డాక్టర్ అయన మాట్లాడుతూ ప్రతి రొజు అందరు 30 నిమిషాలపాటు నడక వ్యాయమం చేస్తే బీపీ షుగర్ థైరాయిడ్ ఊబకాయం ఉబ్బసం నరాల బలహీనత వంటి సమస్యలు రాకుండా ఉంటుందని యోగ ధ్యానం లాంటివి చేస్తే మానసికోల్లాసం కలిగి ఉంటుందని ఎంత అస్థి అంతస్తులు ఉన్న ఆరోగ్యంగా లేకపోతే అవి వ్యర్థం అని ఆరోగ్యాన్ని డబ్బులతో కొనలేమని కేవలం వ్యాయమంతోనే సాధ్యమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఎంఆర్ఓ ఎంపి ఓఆర్.ఐ ఈఓ ఎంఆర్ఓ సిబ్బంది మండల ఆఫిస్ సిబ్బంది గ్రామ పంచాయితీ సిబ్బంది నాయకులు బుద్ధ నాగరాజు దయాకర్ రెడ్డి అమర రాము రేషన్ డీలర్ యువకులు తదితరులు పాల్గోన్నారు.





## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం వచ్చేలా కృషి చేయాలి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 30**

దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బాక ప్రధానోపాధ్యాయులు జమ్మీర్ ఉద్దీన్ ఆదేశాలు తో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది తో కలిసి అంబేద్కర్ నగర్ కాలనీ ,బీసీ కాలనీ, 1వ, 14వ వార్డు లో సర్వే చేసి కాలనీలో బడి బాట కార్యక్రమాన్ని బ్యానర్ పోస్టర్లతో ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం వచ్చేలా కృషి చేయాలనీ అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అన్నట్టుగా ఉండేట్లు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్,నర్సింగరావు,కవిత,వెంకటేశం,కుమారస్వామి,నరసింహారావు, కుమారస్వామి,అవినాష్, రామకృష్ణ, రాజు,అసిస్టెంట్ మీరాజ్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**టియు జెఎసి సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** గజ్వేల్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ సమీకృత కార్యాలయ భవనంలో టియూ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేధిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరిలతో కలిసి గజ్వేల్ ఆర్డీవో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పోరాటాల త్యాగాల చరిత్ర అని 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది మలిదశ ఉద్యమంలో 1200 మంది రాష్ట్ర సాధనలో అమరులయ్యారన్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిత్రమైపోయాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు 30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది ఉద్యమకారులలో సగం మందికే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఆర్థిక సాయం చేసిందని మిగతా ఉద్యమకారులకు ఆర్థిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 100 ఎకరాలలో అమరవీరుల స్మృతిమనం ఏర్పాటు చేయాలన్నారు. అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు 50 శాతం సబ్సిడీతో కూడిన కోటి రూపాయల వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలన్నారు.రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో అమర వీరులకు గుర్తుగా స్మారక భవనం నిర్మించాలన్నారు. ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య ప్రమాద బీమా సహకారం కల్పించాలన్నారు.ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర కోశాధికారి గంగి రాజు చంద్రకళ నరసన్న బాలరాజ్ కనుక ప్రసాద్ దోమ రాజు పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో పచ్చ చెట్టు పెంచుదాం

**రోగులనుఆరోగ్యంగా ఉంచుదాం**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 30** దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో పచ్చదనం చెట్ల పెంచాలని ఆలోచన ఆస్పత్రి సూపరిండెంట్ హేమ రాజ్ సింగ్ అన్నారు. హాస్పిటల్ సిబ్బంది చుట్టుపక్కల గడ్డి పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని వారికి సూచన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలంతా వర్షాకాలం లో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల మురుగు గుంతలు లేకుండా దోమలు రాకుండా జాగ్రత్తగా ఉండాలని వారు చెప్పారు. మిగతా కీటకాలను కుట్టకుండా జాగ్రత్త తీసుకోవాలి ఆయన అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులను చికిత్స చేసి ఇంటికి పంపించే వరకు తగు చర్యలు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారికి సహకరిస్తారని వారు అన్నారు. ప్రతి గ్రామంలోని ప్రజలంతా ఆరోగ్యాలతో ఉండాలని దుబ్బాక సూపర్డెంట్.డాక్టర్ హెమ్ రాజు సింగ్ అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో బాడీ పంట చల్లగా ఉండాలి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు



## నేడు వరంగల్ లో జరిగే మంద కృష్ణ మాదిగ సన్మాన సభ విజయవంతం చేయాలి

**ఏం.ఎస్.పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పర్శరాములు**



**సిద్దిపేట మే 30** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కి భారతదేశ పురస్కారాలలో ఒకటైన పద్మశ్రీ అవార్డు ను ఈ నెల 27న భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు ను అందుకోవడం జరిగిందని, ఈ పురస్కారం మాదిగ జాతికి గర్వకారణని ఎమ్.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు పెర్క పర్శరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కు సిద్దిపేట ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 31న వరంగల్ లో మందకృష్ణ మాదిగ. స్వాగతం పలుకుతూ అదే రోజున జాతీయ కమిటీ సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని.ఇట్టి సన్మాన కార్యక్రమానికి సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై స్వాగత సన్మాన సభను విజయవంతం చేయాలని తెలిపారు.



## అంగరంగ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

- కుకునూరు పల్లి పట్టణంలో
- గౌడ సంఘం ఆధ్వర్యంలో

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ఘనంగా శ్రీ రంగ రంగా వైభవంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణం ఉత్సవంలో డబ్బు చప్పులతో ఊరేగింపుతో విశేషంగా మేమందరము అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గొడ్డు గోదా పిలపాపలతో నుండు నూరేళ్లు వర్ధిల్లాలని బాగుండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని వేడుకుని విశేషంగా అమ్మవారి సేవకు అంకితమై ఐదు రోజుల పాటు గా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారి సేవలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవం గా పూజ వేద పండితులచే హోమం ఐదు రోజులపాటు కుకునూరుపల్లి గౌడ సంఘం సభ్యులు నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సాహానికి హాజరైన వారు తొగుట శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అమ్మవారిని వేడుకుని భక్తిశ్రద్ధలతో చాలా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం గౌడ్ సంఘం అధ్యక్షులు ఈద్ మౌళి గౌడ్ మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్ పి ఆంజనేయులు గౌడ్ గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు జె బాలగౌడ్ నర్సిములు గౌడ్ నర్సిములు గౌడ్ శివలింగ్ గౌడ్ శివ లింగ్ బిక్షపతి గౌడ్,గౌడ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల నీతులు చెప్పడం మానుకోవాలి.

**చేర్యాల ప్రెస్ మీట్ లో విమర్శించిన సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి..**

**చేర్యాల, మే 30 (సిద్దిపేట పవర్)** చేర్యాల ప్రాంతానికి ఆరు నెలలకు ఒకసారి అయినా రాని భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం రోజున చేర్యాల ప్రాంతా ప్రజా వ్యతిరేకి ప్రతాప్ రెడ్డి తో పర్యటించడం సిగ్గుమాలిన చర్య అని *సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు . గురువారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం రోజున చేర్యాల ప్రాంతంలో కొమ్మూరు ప్రతాప్ రెడ్డి తో పర్యటించడం సిగ్గుమాలిన చర్య ఎన్నికల సందర్భంగా చేర్యాల అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభ లో మాట్లాడుతూ చేర్యాల రెవిన్యూ డివిజన్ నా మొదటి ప్రాధాన్యత అంటూ ప్రకటన చేసిన భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ ప్రాంతాన్ని మర్చిపోవడం సరైనది కాదని చేర్యాల ప్రాంత వ్యతిరేకైనా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి కార్యక్రమాలలో పాల్గొనడం సిగ్గుచేటని మల్లారెడ్డి అన్నారు. చేర్యాల ఇందిరమ్మ ఇండ్లలో అవినీతికి పాల్పడుతూ నిజమైన పేదలకు అర్హులైన వారికి కేటాయించకుండా కమిషన్ లు ఇచ్చే వారికి మాత్రమే ఇల్లు కేటాయిస్తున్నారు.చేర్యాల ప్రాంతంలో 56 గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణంలో లక్ష రూపాయలకు గాను 10 శాతం పర్సంటేజ్ తీసుకుంటూ పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడుతున్న కొమ్మూరు ప్రతాపరెడ్డిని వెనకేసుకుని ఎంపీ తిరగడం సరైనది కాదన్నారు. చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూల్మిట్ట మండలాలలో చెరువులు, కుంటలు కలిపి 133 ఉండగా ఏ ఒక్కటి కూడా నీటితో నింపినట్లు లేదన్నారు,ఈ పరిస్థితి ఎంపీ కి కనబడడం లేదా అని ప్రశ్నించారు. చేర్యాల ప్రాంత రైతులకు ద్రోహం చేసిన చరిత్ర ఎంపీ కి దక్కుతుంది అన్నారు. ఐకెపి కేంద్రాల్లో అవినీతి జరుగుతున్న ఎంపీ పట్టించుకోవడం లేదు పైపైన పర్యటనలు తప్ప ఈ ప్రాంతానికి చేసింది శూన్యం అని అన్నారు.ఆరు గ్యారెంటీలకు గాను మూడు గ్యారెంటీలు కూడా అమలు కావడం లేదు అన్నారు.ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు తో గెలిచామని



గర్వంతో ఉన్నందున ప్రజల సమస్యలు వారికి కంటికి కనబడడం లేదని అని ఇప్పటికైనా కళ్ళు తెరుచు కొని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని లేని పక్షంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం నేర్పుతారని ఆ రోజులు దగ్గర పడ్డాయి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో ప్రజల్ని సమీకరించి పోరాటం చేసి గుణపాఠం నేర్పుతామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట మావో, చేర్యాల మండల కార్యదర్శి ,బండకింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, మూస్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, తప్పతి రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**దాసరి సుధాకర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు**

**నంగునూరు, మే, 30 (సిద్దిపేట పవర్):** బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంతో పాటు, ఐదో తరగతి పూర్తయిన విద్యార్థులను, ఏదో తరగతి పూర్తయిన విద్యార్థులను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారి ప్రసాదరెడ్డి కోరారు. శుక్రవారం మగ్ధుంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ముందస్తు బడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులతో గ్రామ సభ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.ఈజీఎస్ పనులు నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి అక్కడ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అత్యధికంగా ఈజీఎస్ పనుల్లో నిమగ్నమై ఉన్నారన్నారని ఎక్కువ మంది దినసరి వేతనంతో కుటుంబాలను పోషిస్తున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని సూచించారు. తమ పాఠశాలల్లో జరుగుతున్న విద్యా బోధన, ఇతర కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయం, ప్రయోగశాలలతో అర్థవంతమైన బోధన అందిస్తామని చెప్పారు. ప్రతి నెల విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నత చదువులు చదివి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక, ఆర్థిక, కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా విద్యాబోధన చేస్తారని చెప్పారు. స్థానిక ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డు ద్వారా విద్యా బోధనను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యం కోసం యోగా, క్రీడలను నేర్పిస్తున్నట్లు చెప్పారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లతో పాటు గ్రంథాలయ సౌకర్యం ఉంటుందన్నారు. ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థికి ప్యూరిఫైడ్ మంచినీటిని అందిస్తామన్నారు. విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. బాలికలకు ఆత్మ రక్షణ మెళకువలను నేర్పిస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా మన గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలన్నారు. ప్రతి విద్యార్థి రోజు బడికి వచ్చేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పాఠశాల బోధన, మధ్యాహ్న భోజనం విషయంలో ఏమైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దాతల సహాయంతో స్టేషనరీ, ప్లేట్లు, గ్లాసులు, బ్యాగులు, వాటర్ బాటిల్స్ , స్పోర్ట్ డ్రెస్సులు, టై బెల్టులు, పరీక్ష అట్టలు, రిబ్బన్లు అందించినట్లు వివరించారు. ప్రైవేటుకు వెళుతున్న విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, ధీకొండ గోవర్ధన్, ముస్లి రాజు, ఎం.డి.రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



## దేశభక్తిని, ఆధ్యాత్మికతను నింపుతున్న బాలానందం వేసవి శిబిరం

**సిద్దిపేట మే 30**

సిద్దిపేట పట్టణం శివాజీ నగర్ లోని బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వేసవి శిబిరం కొనసాగుతుంది. మొదటి రోజు తెలంగాణ డెంటల్ హాస్పిటల్ డాక్టర్. అరవింద్ కుమార్ , సంరక్షణ హాస్పిటల్ డాక్టర్. శ్రవణ్ కుమార్, డెర్మటాలజిస్ట్ డాక్టర్. అలేఖ్య, చేతిరాత నిపుణులు ఎజాజ్ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొని పిల్లలకు నైతిక విలువలు ఆరోగ్యసూత్రాలను తెలియజేశారు. బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహకురాలు బి. కే .భవాని మాట్లాడుతూ పిల్లలు రోజు ధ్యానం చేయాలి, చక్కని విలువలు నేర్చుకుని చదువులో, అన్ని రంగాలలో ముందుకెళ్లాలని తెలియజేస్తూ అథిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన, కేక్ కట్ చేసి శిబిరం ను ప్రారంభోత్సవం చేశారు. అతిధులకు శాలువాలను కప్పి ఈశ్వరీయ కానుకను అందించారు, ఇంకా రెండు రోజుల శిబిరంలో సైన్స్ ప్రాక్టికల్ సాజిద్ అలీ , అమరేందర్ రెడ్డి మోరల్ వాల్యూస్, రాజ్ కుమార్ వర్మ తెలుగు ప్రాముఖ్యతను, పిల్లల మానసిక శక్తి కి ఆధ్యాత్మికత ఆవశ్యకతను తెలియజేసే ఓంకార్ మొదలగు వారిచే వివిధ అంశాలు, పిల్లలకి మాదకద్రవ్యాలు, పొగాకు నిషేధం గురించి, జాతీయ హీరోల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కళాంజలి రాజేశం, జబర్దస్త్ ఫేమ్ ప్రార్థిని బృందం యొక్క ప్రదర్శన, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, మ్యాజిక్ నిపుణులు రమేష్ ప్రదర్శనలు, ప్రాక్టికల్ అనుభవాలతో నీతి కథలు ఉంటాయి అని పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు బి కే స్వప్న బికే. స్రవంతి, సంస్థ సభ్యులు ఓంకార్, బిందు, డా.ఉదయ్ కుమార్ ఉన్నారు.

## పదేళ్లలో హుస్నాబాద్ మండలానికి 40 ఇల్లు మాత్రమే ఇచ్చారు.

- ఇప్పుడు ఏడాదికి 200 ఇళ్ల చొప్పున నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం
- రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట బ్యూరో:** పదేళ్లలో హుస్నాబాద్ మండలానికి 40 ఇల్లు మాత్రమే ఇచ్చారని తమ ప్రభుత్వం ఏడాదికి 200 ఇళ్ల చొప్పున నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో హుస్నాబాద్ మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి మాట్లాడారు. మొదటిసారి 160 మోడల్ ఊర్లో 117 ఇల్లు వచ్చాయని చెప్పారు 400 నుండి 600 లోపు ఇల్లు నిర్మించుకోవాలని చెప్పారు.పునాదులు పెద్దగా వేస్తే పైసలు రావని చెప్పారు ప్రభుత్వ నిబంధనల మేరకే ఇళ్ళు నిర్మించాలని చెప్పారు ఇళ్ల ఎంపిక ప్రక్రియ అర్హత ఉండి పేదలల్లో పేదలకు మాత్రమే ఇళ్లు మంజూరు అయ్యాయని చెప్పారు అనర్హులకు ఇల్లు మంజూరు అయితే అది క్యాన్సల్ అవుతుంది..ఎవరికి ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు ఫ్రీ ఇసుక ట్రాక్టర్ కూపన్ లు వస్తాయని చెప్పారు . ఇందులో కూడా బాత్రూం స్కీమ్ ఉందని .. ఉపాధి హామీ కింద బాత్రూం నిర్మించుకోవచ్చునని చెప్పారు ఇంకుడు గుంతల కి డబ్బులు ఇస్తారు..ఇళ్ల నిర్మాణానికి పైసలు కావాలని అనుకుంటే మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు రుణం ఇస్తారని చెప్పారు మీ ఊర్లలో యువత ఖాళీగా ఉండకుండా శిక్షణ ఇచ్చేలా సెట్విన్ లో తీసుకోవాలని చెప్పారు నమూషి పడకుండా పనులు చేస్తూ జీవనోపాధి చేసుకోవాలని ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం చేస్తామని చెప్పారు మీకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారు..200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం, 500 కి గ్యాస్ ఇస్తున్నాం,65 వేల ఉద్యోగాలు ఇచ్చాం ,బస్ స్టాండ్ అభివృద్ధి చేస్తున్నామని 150 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నాం,డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నమని చెప్పారు. నియోజవర్గం మొత్తం ఎక్కడికక్కడ డబుల్ రోడ్డు నిర్మిస్తున్నమని చెప్పారు ఇల్లు కట్టుకొని సంతోషంగా ఉండాలి.. ఎక్కడ అవినీతి జరగకుండా ఇస్తున్నామని చెప్పారు ప్రభుత్వం రోడ్ల సమస్య ,తాగునీటి సమస్యలు లేకుండా చేశాం ,భూ పంచాయతీ లేకుండా భూ భారతి తీసుకొచ్చామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,జిల్లా కలెక్టర్ మను చౌదరి , అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు

## ఆడబిడ్డల వివాహానికి అండగా నిలుస్తున్న ధర్మవరం బ్రహ్మం...



**సిద్దిపేట, మే 30:**

ఆడబిడ్డల వివాహానికి మున్సిపల్ కౌన్సిలర్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మవరం బ్రహ్మం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం స్వప్న అండగా నిలుస్తున్నారు. శుక్రవారం సిద్దిపేట ధర్మవరం బ్రహ్మం ఇంటిలో విఠలాపురం గ్రామానికి చెందిన కలకుంట్ల వసంత కీర్తిశేషులు లక్ష్మణ్ కనిష్ట పుత్రిక "సింధు "వివాహానికి పూస్తే మట్టెలు ,గాజులును ధర్మవరం బ్రహ్మం స్వప్న లు అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే ,మట్టెలు, చీర, గాజులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటూ నా వంతు సహాయం చేయడం జరుగుతుందన్నారు.

# ట్రిపుల్ ఐటీ ప్రకటన జారీ






**నేటి నుంచి ఆన్ లైన్ లో స్వీకరణ**

**నంగునూరు, మే 30 (సిద్దిపేట పవర్):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వ విద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ట్రిపుల్ ఐటీలలో 2025 26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. బాసర ట్రిపుల్ ఐటీలో 1500 సీట్లు, కొత్తగా మహబూబ్ నగర్ క్యాంపస్ లో 180 సీట్లు కలిపి మొత్తం 1680 మందికి ప్రవేశం కల్పిస్తారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా ప్రభుత్వ నిబంధనల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు. రెండేళ్ల పీయూసీ (ఇంటర్ తో సమానం), నాలుగేళ్ల బీటెక్ కోర్సును కలిపి ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సు అని పిలుస్తారు. రెండేళ్ల పీయూసీ స్కోర్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం బీటెక్ బ్రాంచ్ కేటాయిస్తారు.

**ఫీజుల వివరాలు**

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఏడాదికి రూ.36 వేల ఫీజు చెల్లించాలి. ట్యూషన్ ఫీజు రీయింబర్స్మెంట్ కు అర్హులైన విద్యార్థుల చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రవేశ సమయంలో ఆరోగ్య బీమా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.3,500లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 3,000లు చెల్లించాలి. క్యాషన్ డిపాజిట్ కింద అన్ని కేటగిరీల అభ్యర్థులు రూ.2,000లు చెల్లించాలి. కోర్సు పూర్తయ్యాక క్యాషన్ డిపాజిట్ తిరిగి చెల్లిస్తారు. ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాల్లో పని చేసే వారి పిల్లలు ఏడాదికి రూ.1.36 లక్షలు, ఎన్ఆర్ఐ విద్యార్థులు రూ.3 లక్షలు ట్యూషన్ ఫీజు చెల్లించాలి. అభ్యర్థులు ఈసేవ, మీసేవ, టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఓసీ, బీసీ అభ్యర్థులు దరఖాస్తు రుసుం రూ.500లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.450లు, ఇతర రాష్ట్రాలకు చెందిన (గ్లోబల్ కేటగిరీ) వారు రూ.1,500లు, భర్తీ కాకుండా మిగిలి పోయే గ్లోబల్ కేటగిరీ సీట్లలో ప్రవేశం పొందాలనుకునే తెలంగాణ రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు రూ.1500ల దరఖాస్తు రుసుం చెల్లించాలి. ఎన్ఆర్ఐ అభ్యర్థులు వంద యూఎస్ డాలర్ల దరఖాస్తు రుసుం చెల్లించాలి

**ప్రవేశాల షెడ్యూల్, అర్హతలు**

మే 31వ తేదీ నుంచి జూన్ 21 వరకు దరఖాస్తుల స్వీకరిస్తారు. వికలాంగులు, సైనికోద్యోగుల పిల్లలు, ఎన్సీసీ, స్పోర్ట్స్, గ్లోబల్ కేటగిరీకి చెందిన వారి దరఖాస్తులను జూన్ 25 తేదీ వరకు స్వీకరిస్తారు. జూలై 4 వ తేదీన ఎంపిక జాబితా విడుదల జూలై 7 వ తేదీన తొలి విడత కౌన్సెలింగ్ విద్యార్థులు ప్రథమ ప్రయత్నంలో 2025ఎస్సెస్సీ తత్సమానపరీక్షలోరెగ్యులర్‌గాఉత్తీర్ణులైఉండాలి. 31122024 నాటికి 18 ఏళ్లు దాటరాదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 21 ఏళ్లు నిండకూడదు. పదో తరగతిలో మార్కుల ఆధారంగా మెరిట్ పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తారు. నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వారి మార్కులకు ఒక్కో సబ్జెక్టు నాలుగు మార్కుల చొప్పున మొత్తం 24 మార్కులు అదనంగా కలుపుతారు. బాసర ట్రిపుల్ ఐటీలో 85 శాతం సీట్లను స్థానికంగా, మిగిలిన 15 శాతం సీట్లను మెరిట్ కోటాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులకు కేటాయించారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు ఆరు శాతం, బీసీఏ ఏడు శాతం, బీసీబీ పది శాతం, బీసీసీ ఒక శాతం, బీసీడీ ఏడు శాతం, బీసీఇలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఉంటుంది. ప్రత్యేక సీట్ల కింద వికలాంగులకు మూడు శాతం, సైనికోద్యోగుల పిల్లలకు రెండు శాతం, ఎన్సీసీ విద్యార్థులకు ఒక శాతం , స్పోర్ట్స్ కోటా కింద 0.5 శాతం సీట్లను భర్తీ చేస్తారు. బాలికలకు 33.33 శాతం సీట్లను సమాంతరంగా కేటాయిస్తారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థులే కాకుండా వేరే రాష్ట్రాల వారికి, అంతర్జాతీయ విద్యార్థులకు, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వారి పిల్లలకు అదనపు సీట్లు కేటాయిస్తారు. విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యాలతో పాటు, రెండు జతల యూనిఫాం, షూలు, ల్యాప్ టాప్ లు, ఇతర సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తారు.